క్లుప్తంగా

కేంద్ర మంత్రి పరామర్శ


సాయికృష్ణ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కేంద్ర మంత్రి సంజయ్

బోయినపల్లి: మండలంలోని మర్లపేట గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త నక్క సాయికృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కేశవేని పోశయ్య అనారోగ్యంతో చనిపోయాడు. ఇరువురు కుటుంబీకులను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, నాయకులు ఉదారి నర్సింహాచారి, క్యాతం తిరుపతిరెడ్డి, ఎడపల్లి పరశురామ్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, బోగోజి గంగాధర్‌చారి, కొండం శ్రీనివాసరెడ్డి, మెరుపుల గంగాధర్, గంగయ్య, కందారపు వెంకటేశ్, రవి, అనీల్, శరత్‌చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి సన్మానం


స్వప్నకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా బాధ్యతలు చేపట్టిన డి.స్వప్నను మంగళవారం మండల నాయకులు పలువురు మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈడీని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. వారిలో జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకని రంజిత్, సిలివేరి చిరంజీవి, ప్రేమ్‌కుమార్, బూర తిరుపతి, మునిగె రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవకోటి దత్తహోమం


హోమం నిర్వహిస్తున్న పండితులు

బోయినపల్లి: మండలంలోని వరదవెల్లి గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ గురుదత్తాత్రేయ స్వామి ఆలయంలో మంగళవారం నవకోటి దత్తహోమం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అవధూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి ఉత్తరాధికారి విజయానందతీర్థ స్వామి ఆశీస్సులతో లోక కల్యాణార్థం నవకోటి దత్త హోమం నిర్వహించారు. వేదపండితుల, అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు రత్నాకర్‌శర్మ, వివిధ ప్రాంతాలకు చెందిన వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

సన్మానం

తంగళ్లపల్లి: మండలంలోని ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న గుండెల్లి రవీందర్, గాజెంగి కీర్తి, పదోన్నతిపై వెళ్తున్న పట్టె పద్మ, మంచికట్ల భవానిని ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు అంజలి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, తిరుపతి, శ్రీకాంత్, కళాప్రపూర్ణ, జ్యోతిరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.
వీర్నపల్లి: మండలంలోని వన్‌పల్లి, శాంతినగర్, సీతారాం నాయక్ తండా గ్రామాల మాజీ ఎంపీటీసీ దంపతులకు మంగళవారం మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కుమార్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు,గజ్జల నగేశ్ తండ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



ఎల్లారెడ్డిపేట: పర్యావరణ పరిరక్షణ అందరూ సామాజిక బాధ్యతగా భావించాలని, విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ కోరారు. మండలకేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో మంగళవారం గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ఆర్‌వి సంతోష్, స్కూల్ ఏజీఎం జితేందర్, ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, డీన్ విజయ్‌కుమార్, ఏవో శేఖర్, ప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జి దివ్య, ప్రీప్రైమరీ స్కూల్ ఇన్‌చార్జి పూర్ణిమ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం
గంభీరావుపేట: మండలకేంద్రంలోని ఛత్రపతి శివాజీ మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిల్లెల్ల పర్శరాములు, ఉపాధ్యక్షులుగా చెల్లపురం దేవయ్య, నాయకపు నర్సింలు, అక్కపల్లి పెద్ద బాలయ్య, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా వేశాల రాజు, సంయుక్త కార్యదర్శులుగా పంతుల వారి శంకర్, పొన్నాల సంతోష్, ఆ కుల ప్రశాంత్, కొట్టె బాలరాజు, నరాని రాజు, కార్యవర్గ సభ్యులు, సలహాదారులను ఎన్నుకున్నారు.

ఇళ్ల మధ్యే వేలాడుతున్నాయ్..

- విద్యుత్ తీగలతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలో ఆయాగ్రామాల ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు చేపట్టాలని డిమాండ్


ఆరెపల్లిలో ఇంటికి విద్యుత్ తీగలు తగలకుండా ఏర్పాటు చేసిన కర్రలు


చేతికి అందేలా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు

వేములవాడఅర్బన్: విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలి యని పరిస్థితి. తరచూ మరమ్మతుల పేరుతో సరఫ రాలో కోతలు విధిస్తున్నా క్షేత్రస్థాయిలో సమస్య ప రిష్కరించడం లేదు. పలుసార్లు అధికారులకు ఫిర్యాదుచేసినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏటా వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలోని ఆరెపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రమాదాలు జరిగితే త ప్ప స మస్యను పరిష్కరించరా అని వారు వాపోతున్నారు.

గాలొస్తే కరెంట్ కట్..
ఆరెపల్లి గ్రామంలో ఇళ్ల పక్కన ఉన్న విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని గ్రామస్తులు వాపోతున్నారు. లూజువైర్లు ఉండటంతో గాలొస్తే విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగులుతూ మంటలు చెలరేగుతున్నాయి. దీంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. రాత్రిపూట ఇబ్బంది పడుతున్నామని, ఒక్కోసారి తెల్లవారుజాము వరకే చీకట్లోనే ఉండే పరిస్థితి నెలకొంది. వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు చేతికి అందేలా ఉండగా ఇళ్లనుంచే వెళ్లే మెయిన్ వైర్లకు కట్టెలను అడ్డుగా పెట్టారు.

పంటపొలాల్లో సైతం..
వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్, నాంపల్లిలోని పంటపొలాల్లో విద్యుత్ లూజువైర్లతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చేతికి అందేలా ఉన్న విద్యుత్ తీగలతో ప్రాణాలుపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. విద్యుత్ తీగల కింద కర్రలను ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని వారు కోరుతున్నారు.

కర్రలు అడ్డుపెట్టాం



విద్యుత్ స్తంభం నుంచి మరో స్తంభానికి మెయిన్ విద్యుత్ తీగలు కలిపారు. లూజువైర్లు కావడంతో ఇంటి రేకులకు తగిలేలా ఉన్నాయి. దీంతో కర్రలను అడ్డుగా పెటాం. అధికారులు లూజువైర్లను సరిచేసి సమస్యను పరిష్కరించాలి.

– మంజీడి రాజయ్య, ఆరెపల్లి

భయంగా ఉంది



గ్రామంలోని చాలా ప్రాంతాల్లో లూజువైర్ల సమస్య ఉంది. వానాకాలంలో ఇంట్లోంచి బయటకు వెళ్లాలంటే భయంగా ఉంది. విద్యుత్ తీగలు రేకులకు ఎప్పుడు తగులుతాయోనని బిక్కుబిక్కుమంటున్నాం. దీనిపై అధికారులు చొరవ తీసుకోవాలి.

–ఇటిక్యాల మల్లేశం, ఆరెపల్లి

పట్టించుకోవడం లేదు



గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదం జరగముందే అధికారులు పట్టించుకొని చేతికందేలా ఉన్న లూజ్‌వైర్లను సరిచేయాలి.

– వీరయ్య, ఆరెపల్లి

జాతి పునర్నిర్మాణంలో ఏబీవీపీ ప్రధానపాత్ర


మొక్కలు నాటుతున్న విద్యార్థి నాయకులు

ఎల్లారెడ్డిపేట: విద్యార్థుల్లో జాతీయ భావాలు పెంపొందిస్తూ, జాతి పునర్నిర్మాణ కోసం పరితపించే ఏకైక సంఘం ఏబీవీపీ అని ఆ సంఘం రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్‌కుమార్ అన్నారు. 76వ జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట డిగ్రీ కాలేజీలో మంగళవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యారంగంలోని సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. నాయకులు పెండ్యాల శివ, మందాటి భాను, కొప్పుల నవీన్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే రోడ్డు పనులు ఆలస్యం


నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థత వల్లే దుబ్బాక, ముస్తాబాద్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టలేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటి నర్సింలు, సారుగు రాకేశ్ ఆరోపించారు. ముస్తాబాద్, మోహినికుంట రహదారి శిలాఫలకం వద్ద కాంగ్రెస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ తీరుకు నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి కేటీఆర్ పదేళ్లుగా ముస్తాబాద్, మోహినికుంట రోడ్డు విస్తరణ పనులు చేయలేదన్నారు. రూ.14 కోట్లు మంజూరుచేసి, శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారని, పనులు చేయకుండా కాంగ్రెస్‌ను బదనాం చేస్తున్నారన్నారు. కేటీఆర్ ప్రకటించిన డిగ్రీ కళాశాల ఏమైందన్నారు. కాంగ్రెస్ హయాంలో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక్కడ మధు, వెంకటేశ్ తదితరులున్నారు.

పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి


మాట్లాడుతున్న దొమ్మాటి నర్సయ్య

ఎల్లారెడ్డిపేట: ప్రత్యేక అభివృద్ధి పథకం కింద మంజూరైన నిధులతో పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మండలానికి మొదటి విడతలో రూ.1.50కోట్లు మంజూరుకాగా పనులు జరుగుతున్నాయని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతతో పూర్తిచేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గౌస్, నాయకులు గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, బండారి బాల్‌రెడ్డి, బుచ్చాగౌడ్, దేవయ్య, రాంరెడ్డి, సిరిపురం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి



సిరిసిల్ల ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను సర్దుబాటు చేయాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధి రాజీవ్‌నగర్ ఎంపీహెచ్ఎస్ పాఠశాలలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని ఉపాధ్యాయుల సర్దుబాటు చేసి, ఖాళీల స్థానంలో విద్యావలంటీర్లను నియమించాలని కోరారు. సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతు గంటి రమేశ్, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడం కరుణలత, ఉపాధ్యాయులు ఇప్పలపల్లి శ్రీలత, మామిడాల భూపతి, తపస్ రాష్ట్ర నాయకులు ఉచ్చిడి పద్మారెడ్డి, గుండెల్లి నాగభూషణం పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సిరిసిల్లటౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్లలోని కార్మికభవనంలో మాట్లాడారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేసి కార్పొరేషన్ ద్వారా జీత భత్యాలు చెల్లించాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదే తప్పు చేయవద్దని సూచించారు. ఏజెన్సీల ద్వారా ఉద్యోగులను నియమించే క్రమంలో లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరారు. నాయకులు పంతం రవి, అంగూరి రంజిత్, సోమ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం కోసం ఎదురుచూపులు

- ప్రమాదవశాత్తు కింద పడడంతో విరిగిన కాలు
- దాతలు ఆదుకోవాలని వేడుకోలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మల్లయ్య

ఎల్లారెడ్డిపేట: అసలే పేదరికం.. ఆపై వరుసగా వస్తున్న కష్టాలు.. చేతికొచ్చిన కొడుకు రెండేళ్ల క్రితం చనిపోగా.. వృద్ధాప్యంలోనూ కుటుంబ భారం ఆ తండ్రికి తప్పడం లేదు. వివిధ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆ కుటుంబ పెద్దను ప్రమా దం వెంటాడింది. ప్రమాదవశాత్తు సైకిల్‌పై నుంచి కింద పడడతో కాలు విరిగి ఆస్పత్రి పాలయ్యారు. వివరాలు.. నారాయణపూర్‌కు చెందిన నల్ల మల్లయ్య సోమవారం రాత్రి మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు తీసుకొని ఇంటికొస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో మల్లయ్య కాలు విరిగింది. ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. వైద్యఖర్చులకు రూ.2లక్షల వరకు అవుతుందని వైద్యులు చెప్పడంతో ఆర్థిక స్థోమత లేక దిక్కులు చూస్తున్నారు. దాతలు ఆదుకోవాలని మల్లయ్య కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి

ముస్తాబాద్: యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని ఎస్సై శేఖర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో యువకులకు వాలీబాల్, క్రికెట్, షటిల్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడుతూ యువకులు ఉన్నత లక్ష్యంతో ముందుకుసాగాలన్నారు. గంజాయి, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, కొండం రాజిరెడ్డి, భాను, బాల్‌రెడ్డి, ప్రశాంత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట: గ్రామీణులు మీసేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ కోరారు. మండలంలోని అల్మాస్‌పూర్, రాచర్ల తిమ్మాపూర్ గ్రామాల్లోని మహిళా సంఘాలకు ప్రభుత్వం మంజూరు చేసిన మీసేవ కేంద్రాల ఏర్పాటుకు మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో మీసేవ కేంద్రాల ఏర్పాటు చేసేందుకు సౌకర్యాల గురించి ఆరాతీశారు. త్వరలోనే కేంద్రాలు ఏర్పాటు చేస్తామని శ్రీనివాస్ తెలిపారు. డీపీఎం సుధారాణి, ఏపీఎం మల్లేశం, సీసీలు దేవేందర్, పద్మ, బి.పద్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, రమేశ్, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

కవితలు, పోస్టర్ తయారీలో విద్యార్థుల ప్రతిభ

సిరిసిల్ల ఎడ్యుకేషన్: ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన కవితలు, పోస్టర్ తయారీ పోటీల్లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. వెంకంపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ల నుంచి 140 మంది విద్యార్థులు పోటీపడ్డారు. కవితల విభాగంలో వి.హర్షిత (జెడ్పీహెచ్ఎస్ కుసుమ రామయ్య సిరిసిల్ల), అక్షయ (జెడ్పీహెచ్ఎస్ నర్సింగాపూర్), జి.ప్రణవి (నారాయణపూర్), పోస్టర్ తయారీలో ఎం.వెంకటేశ్వర్లు (జెడ్పీహెచ్ఎస్ హన్మాజీపేట్), కె.లక్ష్మీప్రసన్న (జెడ్పీహెచ్ఎస్ ఆవునూర్) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంఈవో దూస రఘుపతి, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, గోనె బాల్‌రెడ్డి, గడ్డం శంకర్, సాన బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

చందుర్తి: మండల తహసీల్దార్ కార్యాలయాన్ని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ మంగళవారం తనిఖీ చేశారు. మండలంలోని ధరణిలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తహసీల్దార్ శ్రీనివాస్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణిలో స్వీకరించిన అర్జీల రిజిస్ట్రర్‌ను పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, సిబ్బంది ఉన్నారు.

ఏఎస్పీకి రాజన్న ప్రసాదం అందజేత

బోయినపల్లి: వేములవాడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని నీలోజిపల్లికి చెందిన సింగిరెడ్డి బాలమల్లు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏఎస్పీని శాలువాతో సత్కరించి, వేములవాడ రాజన్న ప్రసాదం అందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి బస్టాండ్ వద్ద మంగళవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. రాచర్ల గొల్లపల్లికి చెందిన కిష్టస్వామి గౌడ్ తన బైక్‌పై బస్టాండ్‌లో యూటర్న్ తీసుకుంటుండగా అదే సమయంలో కామారెడ్డి వైపు నుంచి ఎల్లారెడ్డిపేటకు వెళ్తున్న బుగ్గరాజేశ్వర తండాకు చెందిన రాజశేఖర్ ద్విచక్రవాహనం ఢీకొంది. కిష్టస్వామిగౌడ్‌కు తీవ్రగాయాలుకాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో సిరిసిల్లకు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఇద్దరికి తీవ్రగాయాలు
వీర్నపల్లి: ఇరుకుటుంబాల మధ్య మాటామాట పెరిగి ఘర్షణకు దారితీసింది. రెండు కరుటుంబాల వారు దాడిచేసుకోగా ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్ నాయక్‌తండాకు చెందిన రెండు కుటుంబాల మధ్య భూ తగాదాలు ఉన్నాయి. సీత్లాభవాని వేడుకల్లో ఇరు కుటుంబాలు వారు గొడవపడి దాడి చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు తండాకు చేరుకున్నారు. గాయపడిన ఇద్దరిని అంబులెన్సులో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

వేతనాలు చెల్లించండి

సిరిసిల్లటౌన్: పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ కార్మికుల వేతనాలు, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కదారి రాములు కోరారు. కార్మికుల సమస్యలను వివరిస్తూ మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ మేనేజర్ మీర్జా ఫసహత్ అలీబేగ్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులైన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు, హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలన్నారు. ఉద్యోగ సమయంలో మృతిచెందిన కార్మికులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

ఈవో విచారణ చేపట్టాలి

వేములవాడ: గతంలో కల్యాణ లడ్డూలంటే చిన్న బూందీతో తయారు చేస్తే ఎంతో నోరూరించేదని, ఇప్పుడు సామాన్య భక్తుల వద్ద రూ. 1500 కల్యాణం టికెట్ తీసుకుని తక్కువ పరిమాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని కౌన్సిలర్ ముప్పిడి సునంద, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాస్ మంగళవారం ఆరోపించారు. ఆలయ ఉద్యోగులు పూనుకుంటున్నారనీ, లడ్డూ భోగంలోనూ రూ. 900 తీసుకొని ఆలయ ఉద్యోగులు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. దీనిపై ఆలయ ఈవో విచారణ జరిపి కల్యాణం లడ్డూలు, లడ్డూ భోగం రుచికరంగా ఉండేలా చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

చికిత్స పొందుతూ చిన్నారి మృతి

తంగళ్లపల్లి: అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కూతురు అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగారు. మండలంలోని గోపాలరావుపల్లె గ్రామానికి చెందిన ఆలూరి ప్రకాశ్ రెడ్డి – లక్ష్మీ దంపతులకు అవంతిక, ఆలూరి చైత్రిక (5) ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. చిన్న కూరురు చైత్రిక నెలరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స పొందుతూ మంగళవారం కన్నుమూసింది. చిన్నారి మృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.


కోనరావుపేట: నైవేద్యాలతో వెళ్తున్న గిరిజన యువతులు

ఘనంగా సీత్లా భవాని వేడుకలు

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి/కోనరావుపేట/ రుద్రంగి: గిరిజనుల ఆరాధ్య దైవం శీత్లాభవాని వేడుకను తండాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగుండారం, బుగ్గరాజేశ్వరతండా, బాకూరుపల్లితండా, గుంటపల్లిచెరువుతండా, దేవునిగుట్టతండా, కోనరావుపేట మండలంలోని జైసేవాలాల్ భుక్యారెడ్డితండా, గంభీరావుపేట మండలం జగదాంబ తండా, రుద్రంగి వీర్నపల్లి మండలంలోని అన్ని తండాల్లో శీత్లాభవాని వేడుకలు నిర్వహించారు. యువతులు నైవేద్యాలతో ఊరేగింపుగా వెళ్లారు. గిరిజన మహిళలు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గిరిజన నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


వీర్నపల్లి: మొక్కులు చెల్లించుకుంటున్న గిరిజనులు


ఎల్లారెడ్డిపేట: రాచర్లగుండారంలో ..

'మొహర్రం' ప్రారంభం
ఎల్లారెడ్డిపేట: మండలంలోని పల్లెల్లో మొహర్రం వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మసీదుల్లో ఉంచిన పీరీలకు తొమ్మిది రోజుల పాటు హిందువులు, ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పండుగను ఘనంగా జరుపుకునేందుక అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు.